# శ్రీ రమణ జ్యోతి | Sri Ramana Jyothi

ఏప్రిల్ 2019 | April 2019

ఈ సంచికలో ... | IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ కే.యస్. గారి 58వ ప్రవచనం | తాడిమేటి సత్యనారాయణ | 3 |
| 2. | శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు | మల్లాది ఫణిమాల | 7 |
| 3. | శ్రీ భగవాన్ సర్వజ్ఞత | పంతుల లక్ష్మీ నారాయణ | 13 |
| 4. | మార్గదర్శక సూచికలు | డా. వి. రామదాస్ మూర్తి | 22 |
| 5. | The Nature of Mind | Dr.K.Subrahmanian | 30 |
| 6. | Singing The Glory of Sri Ramana Kavyakantha's Sri Ramana Chatvarimsat | | 35 |
| 7. | Saints of Periapuranam Iyarpagai Nayanar | | 39 |
| 8. | Lest We Forget | | 43 |
| 9. | Prof. Shiva Mohan Lal | Prof. Dhareswari | 44 |
| 10. | Homage To Sri Ramana | ChaganLal Yogi | 48 |
| 14. | Unforgettable Years | Manavasi Ramaswami Iyer | 49 |


## Events in Sri Ramana Kendram in April

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 12th April - Punarvasu Satsang - 6.00 - 7.15 p.m.
4. 28th April - Dr. K.S. Birthday

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyoti either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)

# మనస్సు పక్వము చెందితే...

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 58వ ప్రవచనం (18.12.1992)
తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

మనలో కొందరు సుగంధ ద్రవ్యాలు వాడుతారు. అట్లాగ వాడినపుడు ఎదుటివారు గ్రహిస్తారు. వాటిని వాడినట్లు వాడిన వారు చెప్పుకోనవసరం లేదు. అట్లాగే శాంతి సంతోషాల విషయాలలో కూడా. మనం సంతోషంగా ఉంటే దానిని ఇతరులతో చెప్పుకోనవసరం లేదు. అట్టి సందర్భములలో మనతో కూడా ఉన్నవాళ్లు కూడా ఆ కొద్ది సమయంలో సంతోషంగా ఉంటారు. అంటే మనం శాంతిగా వుంటే మన చుట్టూ వున్నవారు కూడా శాంతిగా ఉండగల్గుతారు. మనకు ఎన్ని సమస్యలున్నా, ఇతరులతో కలిసివున్న ఆ స్వల్ప సమయం శాంతిగా ఉండగలిగితే, ఇతరులు కూడా శాంతిననుభవిస్తారు. అంతేకాదు మన గురించి వారు తలిస్తే కూడా చాలు వారు ఆ శాంతిని అనుభవిస్తారు. కనుకనే ఆనంద స్వరూపుడయిన భగవాన్‌ను తలిచినంతనే మనం ఆనందాన్ని అనుభవిస్తాము. వారు శాంతి స్వరూపులు. వారిని ఎంత ఎక్కువగా స్మరిస్తే అంత శాంతిని, ఆనందాన్ని అనుభవించగలుగుతాము.

మనకు జీవితంలో ఎన్నో సమస్యలు కలుగవచ్చు. దానికి కారణాలు చెప్పినంత మాత్రాన ఆ సమస్యలు సమసిపోవు. ఎవరయినా వచ్చి కారణం అడిగితే ప్రారబ్ధం అంటాము. అలాగ చెబితే ఆ కష్టాలు తీరుతాయా? కాని ఎవరయినా తన కష్టాల

గురించి చెప్పుకొంటే, మనం ఎట్టి వివరణలు ఇవ్వక, కేవలం అతను చెప్పే విషయాలను ఓపికతో సావధానంగా వింటే, అతని బాధలను అర్థం చేసుకోగలము. సానుభూతి చూపిస్తే చాలు అతని బరువును దించినట్లవుతుంది. కరుణ, సానుభూతి ఇవి వ్యక్తి బాధను తగ్గించి తేలికపరచగలవు. అతడు కొంచెం కుదుట పడితే దానికి కారణం మనం చూపించే సానుభూతి, కరుణ మాత్రమే. ప్రారబ్ధం, ఇది, అది అని చెబితే వచ్చేది ఏదీ లేదు. ఎందరో భగవాన్‌తో తమ సమస్యలను చెప్పుకొన్నారు. అదంతా మీ ప్రారబ్ధం అని వారు చెప్పలేదు. కాని చెప్పినదంతా భగవాన్ సావధానంగా విన్నారు, వారికి తద్వారా శాంతినిచ్చారు.

చెప్పవచ్చే విషయమేమంటే, ఒకరు సమస్యల గురించి చెప్పు కొన్నప్పుడు మనం సావధానంతో, సానుభూతితో వింటే చాలు. అట్లాగని ఎవరూ చెప్పకుండ, అడగకుండా వుంటే మనం వారికి సలహాలు ఇవ్వకూడదు. ఒకరి సమ్యలను మనం పరిష్కరించ లేము కూడా. ఒకవేళ వారి సమస్యలు తీరిపోతే అది మన గొప్పతనం కాదు. సమస్యలు సమసిపోయినట్లు చెప్పినట్లయితే మనం పొంగిపోకూడదు. సంతోషపడాలి. ఎంతో నమ్రతగా ఉండాలి. భగవంతుడు మనలను ఒక పరికరంగా వాడుకొన్నాడని, అంతా భగవదేచ్ఛ అనే భావం మనలో కలగాలి.

మన సాధనా క్రమంలో ఎన్నో అనుభూతులు కలగవచ్చును. సిద్ధులు కలగవచ్చు. సంకల్పించినవన్నీ నిజంగా నెరవేరవచ్చు, ఇటువంటి వాటి వలన మనం ప్రభావితం కాకూడదంటారు



భగవాన్. నిజంగా ఈ శక్తులన్నీ మనకు వున్నాయని భావించ కూడదు. దారి తప్పకుండా, మనస్సును చెదరనీయక సాధన చేయాలి. శక్తులు ముఖ్యం కాదు. శక్తులున్నాయి అనే వారెవరో తెలుసుకోవాలి. అట్టి స్థితిలో అన్యులెవరూ లేరని, ఇతరులలో మనల్ని, మనలో ఇతరులను చూడగల్గుతాము.

మనకు సమస్యలు ఎందుకు కలగాలి? కారణము వివరించగలమా? వివరించలేము. సమస్యలతో సతమత మౌతున్న వానికి జీవితంలో ఏమి జరుగుతోంది? ప్రారంభంలో ఎంతో అలజడికి గురి అవుతారు. సమస్యలకు మూలకారణం వెదకరు. ఇవి నాకెందుకు జరిగాయి అని ఆందోళన చెందుతారు. ఈ చర్చలన్నీ ఉడుకుతున్న అన్నం వంటివి. ప్రారంభంలో బియ్యం ఉడుకుతూ చివరకు మెత్తబడి అన్నం తయారయినట్లు జీవితంలో సమస్యలు మనిషిని అనుభవంతో మారుస్తాయి. మనిషి మెత్తబడతాడు. సహనాన్ని అలవరచు కొంటాడు. ఈశ్వర కృపతో సమస్యలను ఎట్లాగ స్వీకరించాలో నేర్చుకొంటాడు. స్వీకరించిన క్షణమే మనస్సు తేలికపడి మెత్తబడుతుంది. ప్రారంభంలో బియ్యంలో ఉన్న గట్టిదనం ఉడికిన తర్వాత మెత్తదవుతుంది. అట్లాగే మనిషి కూడా. భగవంతుని కృపతో మనస్సు పక్వమయితే జీవితం పరిపక్వత చెందుతుంది. మనిషిలో మార్పు అట్లే ఏర్పడుతుంది. మనం వేరు, ఇతరులు వేరు అనే భేద భావముండదు. అహంకారం పోతుంది.

ఇంతకీ జరిగిన విధానం అంతా ఒక ఎత్తు. మనకు అర్థం

కాదు. కూర వండిన పిదప మార్పు చెందుతోంది. అట్లాగే నెమ్మదిగా మన జీవితంలోని అనుభవాలే మనలో మార్పులు కలుగజేస్తాయి. ఇదే గురువు మనకు చేసే మహోపకారము. కూరలను తరిగినట్లు, మనస్సులను తరిగి వండి చివరకు భగవంతునికి నివేదిస్తాము. కావ్యకంఠ గణపతిమునిగారు, భగవాన్ ఒక వంటవారని, వారిని ఆశ్రయించిన వారి మనస్సులను తరిగి, వండి తనకే నైవేద్యం చేసుకొంటారు అని చెప్పేవారు.

కనుక నిత్య జీవితంలో మనకు కలిగే అనుభవాలన్నిటినీ ఈ కోణం నుంచే చూడాలి. సమస్యల గురించి ఆలోచిస్తూ ఫిర్యాదులు చేయడంలో అర్థం లేదు. భగవంతుని శరణొందాలి. అపుడే మనము సమస్యల నెదుర్కొనే శక్తిని పొందగలము. జయాపజయాలను దృష్టిలో పెట్టుకొనకుండ సకల శక్తులను ఒడ్డి మన ప్రయత్నాలతో సమస్యలను పరిష్కరించగల్గుతాము. కొన్ని కూరలు త్వరగా వుడుకుతాయి. కొన్ని ఆలస్యంగా ఉడుకుతాయి. ఎందుకు అని ప్రశ్నించలేము. అన్నిటినీ మనం అంగీకరించ గలగాలి.

### భగవత్స్వరూపం

భగవంతుడు సాకారుడా, నిరాకారుడా అని తర్జన భర్జన పడినందువల్ల ఏమి ప్రయోజనం? నీకు ఆకారమున్నదో లేదో నీవు ముందు తెలుసుకో. అప్పుడు భగవంతుడు ఎట్టివాడో తెలుసుకోగలుగుతావు.



# రమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

## అణ్ణామలై స్వామి

- మల్లాది ఫణిమాల

చెల్లపెరుమాళ్ ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రిగారు కుమారుని జాతక చక్రం వేయించగా ఆయన సన్యాసి అవుతారని కుటుంబ జీవనం గడపరని చెప్పారు. దానితో ఆ తండ్రి కుమారుని చదివిస్తే ఆధ్యాత్మికత పట్ల ఆసక్తి పెరుగు తుందని భావించి, బడికి పంపకుండ తనతో పాటుగా పొలానికి తీసుకు వెళ్ళేవారు. భగవంతుని నిర్ణయానికి ఎదురీదడం మానవ మాత్రులకు సాధ్యమా? కుమారుని వారు ఎంతకూ చదివించ డానికి ఇష్టపడకున్నారు. ఆతడు తనకు తానుగా అక్షరాలను కూడబలుకుకొని పదములను చదవడం నేర్చుకున్నారు. ఆయన యొక్క ఈ పట్టుదలే ఆయనను గమ్యానికి చేర్చడంలో జీవిత మంతా వారికి తోడుగా వుండింది. ఒకసారి ఆయన పొలానికి వెడుతూ కొందరు సాధువులను చూసి ఆకర్షితులై రహస్యంగా వారిని కలిశారు. వారి ద్వారా ఆధ్యాత్మిక పుస్తకాలను చదివే వారు. అలాగే ఆ గ్రామములోని ఒక మహిళ యొక్క పవిత్ర భక్తి కూడా వారిని ఆకర్షించినది. ఆమె ఆ బాలుని తన ఇంటికి పిలిచి “కైవల్య నవనీతం” మొదలైన పుస్తకాలను ఇచ్చి, వాటిని చదివి తనకు విశదీకరించమని అడిగేది చెల్లపెరుమాళునకు చదువు రాకున్నను, వేదాంతము పట్ల అనగాహన లేకున్నా

ఆయనలోని అంతర్శక్తి ఏదో, వారికి ఆ పుస్తక పఠనము అర్థమయ్యేలాగా, ఇతరులకు చెప్పడానికి తోడ్పడేది.

ఆయన తరుచుగా తండ్రిగారికి తెలియకుండా ఏదో పుస్తకం చదివి నలుగురికి చెప్పేవారు. అది విన్న ఆ మహిళ వారిని తన యింటికి ఆహ్వానిస్తే వారు ఇంటి నుండి పారిపోయి, అక్కడ ఆరేళ్ళు ఉండిరి. వారు సన్యాసిలాగానే, రుద్రాక్షలు, విభూది ధరించి దేవతలను ఆరాధిస్తూ, ఆధ్యాత్మిక భాషణలు చెప్పే వారు. ఒక రోజు తండ్రి చాటుగా వారిని గమనించినా, కుమారుని ప్రోత్సహించ లేదు. తనకు ఎవరూ సన్యాసం ఇవ్వరని గ్రహించిన అణ్ణామలై చెల్లపెరుమాళ్ తనకు తానే సన్యాసం స్వీకరించి, రామలింగ స్వామి బోధలకు ప్రభావితులై, మానవాళికి సేవ చేయాలనుకుని మట్టికుండలో నీరుంచుకుని, దారిన పోయే వారి దాహార్తిని తీర్చేవారు. ఊరివారి సాయంతో కుటీరము కట్టుకుని బీదలకు గంజి కాచి ఇచ్చేవారు. ఒకసారి కంచి శంకరాచార్యులను కలువగా వారిని తర్వాత గ్రామములో కలుస్తానని చెప్పారు. వారిని తనకు మార్గము చూపుమని అడిగితే ''శివాయ నమః'' అనే మంత్రము ఉపదేశించి దానిని లక్షసార్లు జపించమని చెప్పారు.

ఒకసారి చెల్లపెరుమాళునకు ''భగవానుల ఉపదేశ ఉందియార్'' అన్న పుస్తకము లభించింది. ఆతనికి ఆ పుస్తకం అర్థం కాకున్నా భగవానులను గురించి ఏమీ తెలియకున్నా, వారినే గురువుగా భావించారు. గురువు లభ్యత పట్ల వారికి నిజమైన



ఆనందం, ఉత్సాహం కలిగింది. అప్పుడు వారు, పక్క ఊరిలోని శంకరాచార్యుల వద్ద ఆశీర్వచనము కోరగా, వారు విభూదినీ పదకొండు వెండి నాణేలను ఇచ్చి, ''మంచి కార్యమునకు పోతున్నావు వెళ్ళి రమ్మ''ని ఆశీర్వదించారు.

1923వ సంవత్సరములో 23 ఏళ్ళ చెల్లపెరుమాళ్ అణ్ణామలై చేరారు. ముందుగా వారు శేషాద్రిస్వామివారిని కలవడం తటస్థించింది. చెల్లపెరుమాళ్ గుంపులో నుంచి దూరి స్వామిని దర్శించడానికి ముందుకు వెళ్ళేసరికి, స్వామి వారిని మూర్ఖంగా ఎందుకు వచ్చావు? అరుణాచలంలో ఏముందని వచ్చావు?'' అని తిట్టారు. భయపడి పెరుమాళ్ వెళ్ళి పోయేటంతలో అక్కడున్న భక్తి సముదాయము, వారితో అవి నీకు ఆశీర్వచనాలు. నీవెంత గొప్పవాడివి, ఇక్కడకు వచ్చిన నీ ఆశయము నెరవేరుతుంది అని చెప్పారు. ఆ విధంగా ఆ బాలుడు శేషాద్రిస్వామి వారి ఆశీర్వాద బలముతో రమణాశ్రమంలోకి అడుగుపెట్టారు.

చెల్లపెరుమాళ్ ఆశ్రమం చేరేసరికి భగవాన్ వారికి స్వప్న దర్శన మిచ్చిన విధంగానే కొండ దిగి, కాళ్ళు కడుక్కొని, పాత హాలునకు వెళ్తున్నారు. పెరుమాళ్ వారిని అనుసరించి హాలుకు చేరి, తాను ఒక్కరే అక్కడ ఉండడం చూచి, భావోద్రిక్తులై వారికి సాష్టాంగ నమస్కారం చేసి తాను తెచ్చిన ఎండు ద్రాక్షలను వారి ముందుంచారు. అప్పుడు భగవాన్ వారిని కరుణతో దాదాపు పదిహేను నిమిషాలు చూచి ద్రాక్షలను తిన్నారు. చెల్లపెరుమాళ్ సాక్షాత్తూ శివ నివేదన జరిగినట్లుగా భావించారు. ఆ రోజులలో

స్కందాశ్రమంలో భగవాన్ పరిచారకుడుగా వుండిన అణ్ణామలై అను భక్తుడు 1920లో మరణించాడు. భగవానుకు పెరుమాళును చూడగానే అతడు గుర్తుకు వచ్చి, పెరుమాళును అణ్ణామలై అని పిలిచారు. వారికి అదే పేరు స్థిరపడిపోయింది. భగవాన్ అణ్ణామలై స్వామికి తప్ప వేరేవరికి పేరును మార్చినది లేదు. ఆఖరికి వారి సోదరులైన నిరంజనానందులను కూడా వారు పూర్వాశ్రమం పేరుతోనే పిలిచేవారు.

అణ్ణామలై స్వామి చిన్నస్వామిని కలిసి ఏమి చేయమంటారు అని అడగ్గా, వారు "స్వామికి పరిచారకునిగా ఉండు" అన్నారు. ఇంక అణ్ణామలై స్వామి ఆనందమే వేరు. ఎందుకంటే భగవాన్‌కు దగ్గరగా నిరంతరం, వారి సాన్నిధ్యంలో వుండవచ్చునని వారి ఆనందము. అలాగే ఒకసారి భగవాన్‌ను నాకేమైనా ఉపదేశ మియ్యండి అని అడిగితే, "లోనికి చూడు, నీ యొక్క శరీరం మరియు మనసుతో తాదాత్మ్యం చెందకు. నీవు హృదయంలోనికి ఎంత లోతుగా మునిగితే అది అంత శాంతినిస్తుంది. అదియే నీ శాంతికి మూలం" అని చెప్పారు. ఆ ఉపదేశ మహిమతో వారు ఆశ్రమానికి వచ్చేవారు. తన సాధనకు భంగం కలిగిస్తారేమోనని వేరే ఎక్కడికైనా వెళ్ళి సాధన చేయవచ్చునని తలచి చివరకు భగవానుకు కూడా చెప్పకుండా వెళ్ళిపోయారు. ఆయన అలాగ నడిచి వెళ్ళేసరికి కొంత సేపయ్యాక ఆకలి వేసినవారై ఎన్ని ఇండ్లలో బిచ్చమడిగినా ఆయనకు ఏమీ దొరకలేదు. ఆయన అలా ఆకలితో అలమటిస్తున్నప్పుడు  ఎవరో "ఏయ్! ఎవరు నువ్వు?



ఎక్కడి నించి వస్తున్నావు?" అని అడిగారు. నేను తిరువణ్ణామలై నించి వస్తున్నానని చెప్పారు. దానితో వారు తిరువణ్ణామలైలో ఎక్కడ అని అడిగితే రమణాశ్రమం అని తెలిపారు. రమణాశ్రమం వదిలి ఇక్కడకు వచ్చి ఈ అవస్థపడడం ఎందుకు? మూర్ఖత్వము కాదా! తిరిగి అక్కడికే వెళ్ళమన్నారు. ఆ మాటలు విని ఆయన భగవాన్ వద్దకే వెళ్ళడానికి నిర్ణయించుకొన్నంతనే ఆయనకు అనుకూలంగా భోజనము దొరికి, రైలులో టిక్కట్టు గురించి ఏ ఇబ్బందీ లేకుండా, భగవాన్ చెంత చేరారట. వారు భగవాన్ పాదములపై పడి మన్నించమని కోరగా, భగవాన్ నీవు ఎక్కడికీ పోవద్దు, ఇక్కడే వుండమన్నారు. ఇదే కదా పులి నోట మాంసపు ముక్క చిక్కడమంటే! సాక్షాత్తు భగవాన్ లాంటి గురువు శిష్యుడుని వదలుతారా!

ఒకరోజు అణ్ణామలైస్వామి భగవాన్‌ను ఏమి చేయమంటారని అడిగితే వారు నీళ్ళ టాంకు వద్ద గోడ కడుతున్నారు. వెళ్ళి మేస్త్రి ఏమి చేస్తున్నాడో అడిగి రమ్మన్నారు. అణ్ణామలైస్వామి వెళ్ళి అడిగితే ఆ మేస్త్రీ గోడ కడుతున్నానని చెప్పాడు. ఆ విషయం భగవాన్‌కు చెప్పితే మళ్ళీ చూసి రమ్మని, అలాగ అయిదు సార్లు పంపించారు. ఆ మేస్త్రీ కోపంతో మూర్ఖుడా కనిపించడం లేదా, తెలియకుండ, అడుగుతున్నావా? అని అరిచే సరికి, అణ్ణామలై స్వామికి స్ఫురణ వచ్చింది. అయ్యో భగవాన్ నన్ను ఎందుకు అన్నిసార్లు పంపి వుంటారు? వారు నాకు ఏదో అతి కష్టమైన పనిని ఇవ్వబోతుండవచ్చు లేదా ఈ పనులను పర్యవేక్షించమని

అనవచ్చు అని తలచారు. వారు తలచినట్లే అణ్ణామలైస్వామికి, ఒకరి వల్ల సాధ్యం కానివైన, బహు కష్టమైన నిర్మాణపు పనులు అప్పగించపడ్డాయి. అలాగే ఒకదాని తరువాత ఒకటిగా ఎన్నో నిర్మాణపు పనులు చేశారు. వారు మండుటెండలో చెమట కక్కుతూ పని చేస్తున్నప్పుడూ, సున్నపు బట్టిలో సున్నం తయారీ అప్పుడు విపరీతమైన వేడి ఉండేది. అందరూ ఆయనను ఎగతాళి చేసేవారు. కాని భగవాన్ పనిని గమనించడానికి వచ్చినపుడు మాత్రము అణ్ణామలైస్వామి ఆ కష్టమంతటిని మర్చిపోయే వారు. భగవాన్ వారిని "అణ్ణామలా! నీవు దేహము కాదు. నీవు ఏ పని చేసినా నీవు శుద్ధ చైతన్యంలో స్థిరంగా వుండు. ఈ మనసు, దేహము ఏమీ కాదు. నీవు సర్వవ్యాప్తివి. ఎప్పటికీ ఆ ఎరుకలోనే ఉండు" అని చెప్పేవారు. అంతే కాదు అణ్ణామలై స్వామి యొక్క ప్రారబ్ధాన్ని కడిగి, వారిని తీర్చిదిద్దడానికి అప్పగించినవే ఈ పనులు. అవి సామాన్యమైన నిర్మాణాలు కావు. భగవాన్ వారితో నీవు చేయవలసిన పని ఉంది అని అనడంతో, వారు వెళ్ళిపోయినా, మళ్ళీ వెనక్కు రావలసి వచ్చింది. అణ్ణామలై స్వామి ఇతరుల వ్యాఖ్యల వల్ల బాధపడినప్పటికి భగవాన్ వారిని నీవు ఈ దేహము కాదు. అనంత చైతన్యమని గుర్తు చేసి వారి మనసును తిప్పెడి వారు. భగవాన్ యొక్క ఈ బోధనే అణ్ణామలై స్వామి చాలా శ్రద్ధగా పట్టుకుని, విమర్శలకు, గురువు అనుగ్రహానికి మధ్య ఘర్షణలో ముందుకు వెళ్ళారు.

(సశేషం)



# శ్రీ భగవాన్ సర్వజ్ఞత

- శ్రీ పంతుల లక్ష్మీ నారాయణ

*(శ్రీ భగవాన్ సర్వాంతర్యామి. సర్వజ్ఞులు. కానీ, జరగబోయే విషయాల గురించి మాట్లాడినప్పుడు, ఆయన మాటలు బహు సూక్ష్మంగానూ బహు సూచనాప్రాయంగానూ వుండేవి. శ్రీ పంతుల లక్ష్మీ నారాయణ శాస్త్రి గారు శ్రీ రమణులను దర్శించిన వృత్తాంతాన్ని వారు తెలుగులో 'రమణ సందర్శనము' అను గ్రంథములో పేర్కొన్నారు. శ్రీ శాస్త్రిగారి పర్యటన సందర్భములో, జరగబోవు కొన్ని సన్నివేశాలను గురించి శ్రీ భగవాన్ బహు నిర్దిష్టముగా చెప్పడం అరుదైన విశేషము. 'Surpassing Love and Grace' (పొంగి పొరలే ప్రేమ, కరుణ) అను శ్రీ రమణాశ్రమ ప్రచురణలో పొందుపరపబడిన యీ విశేషాలను పాఠకుల సౌకర్యార్థము, తెనిగించి ప్రచురిస్తున్నాము. శ్రీ భగవాన్ సర్వజ్ఞత యీ వృత్తాంతములో చాలా స్పష్టంగా విశదమౌతుంది.)*

మా దగ్గర బంధువు బ్రహ్మశ్రీ వేదుల రామమూర్తి గారు 1943లో శ్రీ గణపతి ముని గారి సంస్కృత రచన శ్రీ ఉమా సహస్రాన్ని నాకిచ్చి, తెలుగులోనికి అనువదించమన్నారు. శ్రీ భగవాన్ ఫోటోను చూడటం అదే మొదటిసారి. ఆయన ముఖం నన్ను అయస్కాంతంలాగా ఆకర్షించింది. రామమూర్తిగారి సలహా భగవత్ప్రేరితముగా గ్రహించి, అనువదించటానికి వెంటనే ఒప్పుకున్నాను.

నేను ఉద్యోగము చేసే కళాశాల 1946లో వేసవి సెలవులకు మూసివేసినప్పుడు, నేను, నా భార్య, తిరువణ్ణామలకు తీర్థ యాత్రగా బయలుదేరాము. దారిలో కాళహస్తి, తిరుపతి వెళ్ళి భగవత్ దర్శనాలు చేసుకొని, 1946 మే 5వ తారీఖు ఉదయం హాలులోకి వెళ్ళేసరికి, శ్రీ భగవాన్ సన్నిధిలో వేద పారాయణం జరుగుతోంది. శ్రీ భగవాన్ రాచతీవితో సోఫా మీద ఆసీనులై వున్నారు. వారి ప్రథమ దర్శనమే నా హృదయంలో, అనిర్వచనీయమైన ఆనందాన్నీ, గాఢమైన నమ్మకాన్నీ కలిగించింది. భావోద్వేగంతో నాపై నాకు వశం తప్పిపోయి శ్రీ భగవాన్ ఉపాహారానికి లేచినప్పుడు వారి పాదాల ముందు వాలి పోయాను. పరిసరాలేవీ నాకు కనిపించలేదు. శ్రీ భగవాన్‌కు సమర్పించ దలచి తెచ్చిన పుస్తకాలన్నీ చేతుల నుండి జారి నేల మీద పడి పోయాయి. భక్తులలో ఒకరు, పుస్తకాలను నా కందించి, నన్ను భోజనశాలకు తీసుకు వెళ్ళారు. ఉపాహారానంతరం నేను బసకు వెళ్ళి, శ్రీ భగవాన్‌ను స్తుతిస్తూ 'ఆత్మాభీష్ట నివేదనమ్' అన్న శీర్షికతో సంస్కృతంలో యిరవై శ్లోకాలు రచించాను.

హాలుకు మళ్ళీ వెళ్ళినప్పుడు, శ్రీ భగవాన్ తెలుగు మాట్లాడ గలరని తెలియక, నన్ను నేను సంస్కృతములో పరిచయం చేసుకున్నాను. పరిచయంలో భాగంగా, 'ఉమా సహస్రమ్ మయ ఆంధ్రీక్రితమ్', అని మనవి చేసుకున్నాను. 'ఉమా సహస్రాన్ని తెలుగు లోనికి అనువదించాను అని అర్థము), సమాధానంగా 'ఉమా సహస్రాన్ని తెలుగులోనికి అనువదిస్తున్నారా?' అన్నారు



శ్రీ భగవాన్ చక్కటి తెలుగులో! 'అనువదించాను' అన్న నా మాటను 'అనువదిస్తున్నారా?' అని సరిచేశారు. నేను అనువాదాన్ని పూర్తి చేయలేదని శ్రీ భగవాన్‌కు తెలుసు. 'ఎంత వరకు అనువదించారు?' అన్న శ్రీ భగవాన్ ప్రశ్నకు నూరు శ్లోకాలు మాత్రమే అనువదించి, వ్యాఖ్యానం వ్రాశాను అని సమాధానం చెప్పుకున్నాను.

ఈ సంభాషణ తరువాత, నేను శ్రీ భగవాన్ పై రచించిన శ్లోకాలను చదవడానికి శ్రీ భగవాన్ అనుమతి కోరి, వారి సమ్మతి పై ఎంతో భావావేశంతో వాటిని పఠించాను.

నేను వచ్చిన మూడవ రోజున, శ్రీ భగవాన్‌కు అంతవరకూ నేను అనువదించిన ఉమా సహస్ర శ్లోకాలు చదివి వినిపించే అదృష్టం నాకు దక్కింది. పఠించడం ముగిసిన తరువాత, (సంస్కృత మూల) ప్రచురణ కర్తలకు నా తెలుగు అనువాదం ప్రచురించడానికి అనుమతి యివ్వ వలసినదిగా అభ్యర్థించాననీ, యింత వరకూ సమాధానం రాలేదని శ్రీ భగవాన్‌కు మనవి చేసుకున్నాను. ''పాండిచ్చేరి వెళ్ళి కపాలి శాస్త్రి గారిని కలుసు కున్నట్లయితే, అవసరమైన అనుమతి తెప్పించడం కోసం వారు సహాయ పడగలరు. యెట్టి యిబ్బందీ వుండదు', అని శ్రీ భగవాన్ సమాధానం ఇచ్చారు.

ఆ రోజు మధ్యాహ్నం నేను శ్రీ భగవాన్‌తో, ''మేము యిక్కడకు వచ్చి మూడు రోజులైంది. శ్రీ భగవాన్ అనుమతిస్తే ఈ రాత్రి బయలుదేరి వెళతాము, లేదంటే యింకొక రెండు

రోజులుంటాము'' అని మనవి చేసుకున్నాను. శ్రీ భగవాన్ ఏ సమాధానమూ యివ్వలేదు. తరువాత, భోజనశాలకు వెళ్ళే టప్పుడు శ్రీ దేవరాజ ముదలియార్ గారితో నా అనువాద ప్రచురణ గురించి ప్రస్తావించాను. శ్రీ కపాలి శాస్త్రి గారిని కలవమని శ్రీ భగవాన్ సలహా యిచ్చారు. కనుక, వారిని కలిస్తే కావలసిన అనుమతి తేలికగా లభిస్తుందని శ్రీ ముదలియార్ అన్నారు. నేను చిదంబరం వెడతానని మొక్కుకున్నాననీ, అక్కడకు వెళితే పాండిచ్చేరి వెళ్ళడానికి నా దగ్గరున్న పైకం సరిపోదనీ ఆయనకు వివరించాను. నా వినతి మేర, చిదంబరం వెళ్ళడానికి తేలిక మార్గం వారు నేల మీద గీసి చూపించారు. ఈ వివరణ జరుగుతున్నప్పుడు శ్రీ భగవాన్ మా పక్క నించీ వెడుతూ, 'దారి వివరిస్తూ వున్నారా?' అన్నారు. 'అవును' అని చెబుతూ, శ్రీ ముదలియారు గారు, చిదంబరం వెళ్ళడానికి నేను సూచనలు కోరాననీ, పాండిచ్చేరి వెళ్ళడం కుదరదని చెప్పాననీ భగవాన్‌కు సమాధానమిచ్చారు. "అలాగా! శాస్త్రిగారు పాండిచ్చేరి వెళ్ళరా?'' అని క్లుప్తంగా అడిగి శ్రీ భగవాన్ వెళ్ళిపోయారు.

ఆ రాత్రి మేము ఆశ్రమం వీడి, మరుసటి రోజు ఉదయం చిదంబరం చేరుకున్నాము. ఒక సత్రంలో బస చేసి నటరాజ స్వామి దర్శనం చేసుకున్నాము. నా దగ్గర వున్న స్వల్ప ధనాన్ని చాలా జాగ్రత్తగా, పొదుపుగా, ఖర్చుపెట్టుకుంటూ వచ్చాను. ఆ రోజు సాయంత్రం, సత్రపు కార్య నిర్వహణాధికారితో మాట్లాడుతూ, శ్రీ భగవాన్‌ను సందర్శించిన విషయమూ, పాండిచ్చేరి వెళ్ళమన్న



వారి సలహా పాటింపలేక బోతున్న పరిస్థితీ వివరించాను. పాండిచ్చేరి వెళ్ళడానికి యెక్కువ ఖర్చు కాదనీ, మేము అక్కడకు వెళ్ళడము మంచిదనీ ఆయన నన్ను సమాధానపరిచారు. తానే స్వయంగా మాతో బస్ స్టాండుకు వచ్చి, మూడు బస్ టిక్కెట్లు, తన డబ్బులతో కొని యిచ్చారు.

1946 మే 10వ తారీఖున, శ్రీ కపాలి శాస్త్రి గారిని కలవడానికి వెళ్ళినప్పుడు వారు ఒక విద్యార్థికి ఏవో పాఠాలు చెబుతున్నారు. నన్ను, నేను మళ్ళీ సంస్కృతములో పరిచయము చేసుకొని, నేను రచించిన 'ఆంధ్ర ధ్వాన్య లోకమ్' అనే పుస్తకాన్ని వారికి బహూకరించాను. వారు నా వైపు ఆశ్చర్యముతో పరికించి చూసి, స్పష్టమైన తెలుగులో యిలా అన్నారు: "ఈ అబ్బాయి శ్రీ గణపతి ముని సన్నిహిత శిష్యుడైన శ్రీ ఎమ్.పి. పండిట్‌గారి కుమారుడు. సంస్కృతములో ఎమ్.ఏ. పరీక్షకు చదువుకుంటున్నాడు. వారి పాఠ్య భాగాలలో 'ధ్వాన్య లోకము' అనే అంశం వుంది కనుక అందులో తర్ఫీదు యిస్తున్నాను. ఇప్పుడు మీరొచ్చి, దాని తెలుగు అనువాదము యిస్తున్నారు. అతనికి బోధించడంలో మీ పుస్తకము నాకు బాగా ఉపకరిస్తుందనుకుంటున్నాను''.

ఆ మధ్యాహ్నం, నేను అనువదించిన 'ఉమా సహస్రం' లోని భాగాలను చదివి వినిపించాను - వ్యాఖ్యానంతో సహా! వారు చాలా జాగ్రత్తగా విని, అనువాదం మూలమునకు పూర్తిగా న్యాయం చేసినదని, భాష బహుసరళంగా వున్నదనీ శ్లాఘించారు. చాలా తొందరలోనే పుస్తకాన్ని ప్రచురించేందుకు కావల్సిన

సహాయం చేస్తానని వాగ్దానం చేశారు. శలవు తీసికొనే ముందు, బహు మృదువుగా నాతో "ఇంటి వారు లేనందున నే నొక్కడినే వుంటున్నాను. అందువలన తమకు ఆతిథ్యం యివ్వలేకున్నాను. కనీసం యిదన్నా మీరు స్వీకరించాలి" అంటూ నా చేతిలో ఐదు రూపాయలు బలవంతముగా పెట్టారు.

తరువాత, నేను పాండిచ్చేరి వెళ్ళడానికి నాకైన అదనపు ఖర్చు లెఖ్ఖ వేసుకొంటే, సరిగ్గా ఐదు రూపాయలని తేలింది! వారి నుంచి శలవు తీసుకొనే ముందు, నేను విజయనగరం తిరిగి వెళ్ళటానికి తిరువణ్ణామల మీదుగానే వెళ్ళాలనీ, వెళ్ళేటప్పుడు మళ్ళీ ఆశ్రమం దగ్గర ఆగుతారా అని శ్రీ కపాలి శాస్త్రిగారు అడిగారు. ఈ సంగతి నాకు అంతకు ముందు తెలియదు. శ్రీ భగవాన్‌ను మళ్ళీ చూసే అదృష్టం కలుగుతుందని నేను మహదానంద పడిపోయాను.

పదకొండవ తారీఖు ఉదయం శ్రీ రమణాశ్రమం చేరుకున్నాను. ఆశ్రమం లోనికి అడుగు పెడుతుండగా గేటు దగ్గర నిలబడి వున్న భక్తులలో ఒకరు, "శ్రీ శాస్త్రిగారు పాండిచ్చేరి నుంచి వస్తున్నారు" అనడం వినిపించింది. నేను అనుకోకుండా, నా ప్రయాణం మార్చుకుని పాండిచ్చేరి వెళ్ళిన విషయం వీళ్ళ కెలా తెలిసిందని, ఆశ్చర్యబోయి నేనక్కడకు వెళ్ళిన విషయం మీకెలా తెలిసిందని వాళ్ళను అడిగాను. నేను చిదంబరానికి బయలుదేరి వెళ్ళాక భక్తులొకరు వెళ్ళి శ్రీ భగవాన్‌తో నేను వెళ్ళిన సంగతి చెప్పారట. శ్రీ భగవాన్ సమాధానంగా, "వారు చిదంబరం



వెళ్ళి అక్కడ నుండి పాండిచ్చేరి వెడతారు. తిరిగి యింటికి వెళ్ళే టప్పుడు మళ్ళీ యిక్కడకు వస్తారు. తన ఆశుకవిత్వ ప్రదర్శన మనకు ఇచ్చిన తరువాతే వారు విజయనగరం తిరిగి వెడతారు" అన్నారట.

హాలులోకి, శ్రీ భగవాన్‌కు సాష్టాంగ ప్రణామం చేసిన వెంటనే, వారు "చిదంబరం నుండి పాండిచ్చేరి వెళ్ళారా?" అని ప్రశ్నించారు. నేను భక్త్యావేశంతో, "శ్రీ భగవాన్ కరుణే నన్ను పాండిచ్చేరి తీసుకు వెళ్ళింది. మళ్ళీ ఆ కరుణే నన్ను శ్రీ భగవాన్ సన్నిధికి తీసుకు వచ్చింది" అని సమాధానమిచ్చాను.

ఆ తరువాత భక్తులు నన్ను ఆశు కవిత్వ ప్రదర్శన యివ్వమని కోరారు. అంశమేమిటి అని నేను వినయంతో ప్రశ్నిస్తే, వాళ్ళు వెంటనే 'శ్రీ భగవానే' అంశమని ప్రకటించారు. నేను ఆశువుగా పద్యాలు కూర్చడం మొదలు పెట్టగానే ఏదో దైవిక శక్తి నన్ను ఆవహించినట్లుగా అనుభూతి కలిగింది. ఆ శక్తే పద్య పఠనం చేస్తున్నట్లుగా అనిపించింది. మొదలూ, చివరా తప్ప నేనేమి పాడుతున్నానో నాకు తెలియలేదు. గుంటూరు నుండి వచ్చిన న్యాయవాది శ్రీ సాంబశివరావు గారు నేను చదువుతున్న పద్యాలను కాగితం మీద రాసుకున్నారు కాని నేను పాడుతున్న వేగాన్ని అందుకోలేక, చాలా ఖాళీలు మిగిల్చారు. మొత్తం యిరవై పద్యాలు పఠించాను. నేను పఠించడం ఆపిన తరువాత ఆ కాగితం నాకిచ్చి, ఖాళీలు పూర్తిచేయమని కోరారు. ఆ పద్యములన్నీ ఆశువుగా వచ్చినవి గనుక, నేనేమి పఠించానో నాకే గుర్తు లేదని

బదులు చెప్పవలసి వచ్చింది. శ్రీ భగవాన్ కరుణతో "ఆ ఖాళీలు పూర్తి చేయలేరు. ఆయన ప్రయత్నించినప్పటికీ ఆ పద్యాలు తిరిగి పఠించలేరు" అని సెలవిచ్చారు శ్రీ భగవాన్.

పిమ్మట నాకు తెలిసిందేమిటంటే, నేను చిదంబరం వెళ్ళిన తరువాత, శ్రీ దేవరాజు ముదలియార్ గారు శ్రీ భగవాన్‌తో "శ్రీ లక్ష్మీనారాయణ శాస్త్రి గారు గొప్ప పండితులట. శ్రీమతి నాగమ్మ గారు వారిని చాలా పొగిడారు. గత ఐదు సంవత్సరాలుగా శ్రీ భగవాన్ దగ్గరకు వచ్చిన తెలుగు పండితులందరిలోను శ్రీ శాస్త్రి గారు మహోన్నతులన్నారామె" అని అన్నారట. ఆ దగ్గరలోనే వున్న శ్రీ జి. సుబ్బారావు గారు ఆమెతో ఏకీభవించారట. ఈ మాటలన్నీ విని శ్రీ భగవాన్ యిలా సెలవిచ్చారట. "అవును, వారు గొప్ప పండితులు. విజయనగరం రాజా గారి కాలేజీలో వారు అధ్యాపకులు. ఆయన అంత గొప్ప పండితులని యెవరూ అనుకోరు. చాలా సామాన్యమైన మనిషి అనుకుంటారు. ఆయనకు గొప్ప అవధాని కావాలని కోరిక. కాని యిదంతా మనస్సు యొక్క పోకడ. మనస్సుకు పదును పెట్టిన కొద్దీ, అవధాన శక్తి పెరుగుతుంది. ఇంకా, యింకా పద్యాలు చెబుతారు. కానీ మనస్సుకు శాంతి కరవై పోతుంది. శాంతిని కోరుతున్నప్పుడు యిలాంటి శక్తులన్నీ ఎందుకు? ఈ మాట చెబితే మనుషులకు నచ్చదు. వాళ్ళు ఊరకే వుండలేరు. పద్యాలు రాస్తూనే వుండాలి. నాయన ఒక మాట చెబుతూ వుండేవారు. 'ముందుకు పరిగెత్తే టప్పుడు, ఎంత దూరమైనా యెంత వేగంగానైనా పరుగెత్తగలరు.



కానీ వెనక్కు వెళ్ళాలంటే ఒక్క అడుగు వేయటం కూడా కష్ట మనిపిస్తుంది".

శ్రీ భగవాన్ చెప్పిన యీ మాటలు (ఆశుకవిత్వంపై వారి అభిప్రాయం) నాకు తెలిసిన తరువాత వారి సలహా పాటించి, కవిత్వముపై నాకున్న ఆశలు చాలా తగ్గించుకున్నాను.

* *శ్రీ శాస్త్రిగారు గొప్ప పండితులు. ఆశు కవిత్వం చెప్పడంలో దిట్ట. శ్రీ భగవాన్‌ను దర్శించడానికి వారు వచ్చినప్పుడు వారికి కలిగిన అనుభవాలను శ్రీ దేవరాజ ముదలియార్ తమ 'దినదినము శ్రీ భగవాన్‌తో' గ్రంథంలో పొందుపరిచారు. శ్రీ శాస్త్రి గారు తమ యాత్రా విశేషాలను 'శ్రీరమణ సందర్శనము' అన్న ఈ క్రింది ప్రచురణ, వారి పుస్తకాన్నీ ఆధారంగా చేసుకొని శ్రీ శ్రీహరిరావుగారు కూర్చిన సంక్షిప్త వ్యాసము - శ్రీరమణా శ్రమ ప్రచురణ 'Surpassing Love and Grace' నుండి గ్రహింపబడినది.*

## ధ్యాన సాధనలో పురోగతి

అక్కరలేని తలపులు రాకుండ వుండడం, కావలసిన ఒకే తలపుపై ఏకాగ్రత కుదరడం - ఇవి ఎంతెంతగా చేకూరితే అంతంతగా సాధకుడు ధ్యాన సాధనలో ముందుకు సాగుతున్నట్లు భావించాల్సి వుంటుంది. ఇతరమైన ఏ అనుభవాలూ ఇందుకు ప్రమాణాలు కావు.

# మార్గదర్శక సూచికలు

(మౌంటెన్‌పాత్ జనవరి-మార్చ్, 2019 (సంపుటి 56, సంచిక-11) లో ప్రచురితమైన సంపాదకీయం (సైన్స్) యొక్క అనువాదం)

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

ఈ రోజుల్లో శ్రీ రమణాశ్రమానికి మొదటిసారి వచ్చే సందర్శకులు వేసే ప్రశ్న ఏమిటంటే - "ఇప్పుడు ఈ ఆశ్రమంలో మాకు మార్గదర్శిగా వుండి, తగిన సలహాలను ఇవ్వగలిగే ప్రామాణికమైన సజీవ గురువు ఎవరూ లేరు కదా?" అని. తమ ఈ నమ్మకమే ముఖ్యమని భావించే వారు కొందరు అక్కడి నుండి వెళ్ళిపోతారు. కాని పట్టుదలతో అక్కడే వున్న మరికొందరు తొందరలోనే ఆశ్రమంలోని ఒక గొప్ప శక్తి తమ సమస్యలకు పరిష్కారం ఇవ్వగలుగుతూనే వుందని గ్రహిస్తారు. భగవాన్ శరీరంతో ఆశ్రమం హాలులో కూర్చొని వున్నప్పటి రోజుల్లో జరుగుతూ వున్నట్లే ఆ శక్తి పరిష్కారం చూపిస్తోందని తెలుసు కుంటారు. ఎందుకంటే ఏదో బుద్ధి కుశలతతో జవాబులివ్వడం వల్ల కాదు, వారికి లభించే శాంతి వల్ల అన్ని చింతలు, వ్యాకుల తలు తొలగిపోతాయి. అసలు తమ ప్రశ్నలే అప్రస్తుతమన్న భావన ఏర్పడేది. ప్రశ్న అడిగే వారికి తాము భావించే ఒక వ్యక్తి అంటూ ఎవరూ లేరన్న అభిప్రాయాన్ని కలిగించేది.

ఈ విషయాన్ని లోతుగా పరిశీలిస్తే - మన మనస్సు అన్నది ఆలోచనలు లేదా 'వాసనలు' నిరంతరంగా భ్రమణం చేస్తుండగా వాటితో మనల్ని మమేకమయ్యేటట్లు చేస్తుంది. క్రమంగా, ఏ



ఆలోచనలు మనమే అనుకునేవాళ్ళమో ఆ భావనకు బదులు అసలు ఆ ఆలోచనలకు, స్వతంత్ర, ప్రత్యేక ఉనికి లేదని గుర్తిస్తారు. తాము ధరించిన గుడ్డలు తామేనని ఎవరూ అనుకోరు. సామాజిక వ్యవహారాలలో తాము ఫలానావారు అని చెప్పు కోవచ్చు గాని ఆ వివరణలు జీవం లేని అనుబంధాలు మాత్రమే అవుతాయి. ఆత్మవిచారణ వల్ల మనకు కలిగే లాభం ఏమంటే అంతకుముందు అజ్ఞానంతో భావించినట్లు గాకుండ నెమ్మదిగా ఆలోచనలు, భావోద్రేకాలతో మనం మమేకం కావడం మానుకొంటాము.

కొత్తగా ఆశ్రమానికి వచ్చిన వారికి మరొక దిగ్భ్రమను కలిగించే విషయం వుండవచ్చు. ఏప్రిల్ 1950 సం॥లో భౌతిక దేహాన్ని చాలించిన భగవాన్ రమణ నిరంతరం కరుణతో అవసరమైనప్పుడు భక్తుల కష్టాలను తీరుస్తూ వుండగా బాహ్య గురువు అవసరం లేదన్న దృఢమైన నమ్మకం.

భగవాన్ తమ తనువును చాలించే సమయంలో పలికిన మాటలను ఎలా అర్థం చేసుకోవాలని కొంతమంది తబ్బిబ్బవుతారు:

"కొందరు భక్తులు తమ సంక్షేమం గురించి ఆదుర్దా పడు తున్నారు. 'భగవాన్ లేకపోతే మా గతి ఏమిటి? మమ్మల్ని మేము కాపాడుకొనే సమర్థత మాకు లేదు. ప్రతి విషయానికి మేము ఆయన కృపపై ఆధారపడి వున్నాము" అని భయపడుతూ వున్నారు. దానికి జవాబుగా మహర్షి "మీరు శరీరానికి అమితమైన

ప్రాధాన్యతను ఇస్తున్నారు'' అన్నారు. అంటే తాము శరీరం చాలించిన తరువాత కూడ తమ కృప, మార్గదర్శనంలో ఏ ఆటంకము వుండబోదని నిగూఢంగా చెప్పడమే. అదే ధోరణిలో, ''నేను చనిపోతానని వాళ్ళు అంటున్నారు. నేను ఎక్కడికి పోగలను? నేను ఇక్కడే వున్నాను'' అన్నారు.

మూర్ఖత్వమనిపించే మరొక ప్రశ్న - ''మరి ఆయన ఇక్కడ ఆశ్రమంలో వుంటే, ఆయన సహాయాన్ని ఆశించే భక్తులకు ఆయన ఎందుకు కనిపించరు?'' పట్టుదలతో ప్రయత్నించేవారి జవాబు. ''ఆయన కనిపిస్తారంటారు, కాని అది నేను ఆయనను చూశాను అని చెప్పే విధంగా కాకపోవచ్చు'' ఒక రకమైన, మౌనమైన, తేలికపాటి చల్లని గాలి వీస్తున్నలాంటి హాయియైన అనుభూతి మాత్రమే తెలియవస్తుంది. మనం ఆధ్యాత్మికపరంగా ఎంత గొప్ప వారు లేదా ధర్మశీలురు అన్న విషయాన్ని భగవాన్ అంగీకరించరు. దానికి బదులు మన డంబము, బడాయిలను తొలగించి, మన కల్పనలను మనసు యొక్క ఆటబొమ్మలుగా గుర్తింపజేస్తాడు. మనము దేనిని 'నేను' అని తలుస్తామో అది పొరబాటుతో కూడిన భావన. మన అసలైన స్వభావం మనసు యొక్క పరిమితులకు మించినది. అది మన అజ్ఞానం, సంభ్రమం, తబ్బిబ్బులు మొదలైన మానసిక హద్దులను మించినది. మనసును ఆసరాగా తీసుకుని మనం ఎవరో తెలుసుకొనడం సాధ్యం కాదని మనం గ్రహించడం అవసరం. మనకు అంతకంటే ఉన్నతము, ఎక్కువ నేర్పు కల సాధనం అవసరమవుతుంది. ఈ విషయంలో భగవాన్ మనకు



దారి చూపుతారు.

''వ్యక్తికి బాహ్యమైన ఏ విషయం గురించిన కోరికలూ లేకుండ వుండడమే వైరాగ్యం లేదా నిరాశ. ఆత్మపై పట్టు విడువకుండ వుండడం జ్ఞానం. నిజానికి వైరాగ్యము, జ్ఞానమూ రెండు ఒకటే. ముత్యాల కోసం నడుముకు బండరాయి కట్టుకుని సముద్రపు లోతుల్లోకి చొచ్చుకుపోయే వ్యక్తి సముద్రం అడుగునుండి ముత్యాలను తెచ్చినట్లు అసలైన విరాగి తనలోపల అన్వేషించి అమూల్యమైన ఆత్మను సాధిస్తాడు. నిజమైన సాధకుడు నిరంతరం ఆత్మ యొక్క అసలైన స్వభావం గురించిన స్మృతిని దాన్ని సాధించే వరకు ఎఱుకలో వుంచుకుంటే అది ఒక్కటే చాలు. మనసులో చెదరగొట్టే ఆలోచనలు కోటలోని శత్రువుల లాంటివి. కోటను అధీనంలో వుంచుకున్నంత కాలం, అవి దుమికి బయట పడుతూనే వుంటాయి. కాని కోటలోనుండి శత్రువులు బయటికి వచ్చిన ప్రతిసారి వాటిని ఎక్కడికక్కడ నాశనం చేస్తే, కోటను స్వాధీనం చేసుకొనగలం''.

గురుపరంపరను, భౌతిక సంబంధమైన శ్వాస, చలనం కలిగిన గురువు లేకుండగనే కొనసాగించడం అసాధారణమేమీ కాదు. మన దేశంలో షిర్డీ సాయిబాబా యొక్క అత్యద్భుతమైన ప్రభావం తెలిసినదే. వివిధ స్థాయిల్లోని ప్రజలు షిర్డీ సాయిబాబా మూలంగా సంభవించిన తమ జీవితాల్లోని అనుభూతులను తెలియజేయడం ద్వారా ఈ విషయంలో అనుమానపడవలసినది ఏమీ లేదని చెప్పవచ్చు.

మన కళ్ళ ఎదుట కనిపించే ఈ ప్రపంచం ఒక్కటే కాదు వున్నది. సాంప్రదాయిక సనాతన ధర్మం ప్రకారం 14 లోకాలు వున్నాయంటారు. అందులో ఏడు తీక్షణత, పవిత్రతల్లో ఒకదాని నొకటి మించిన పై లోకాలు స్వర్గమని పిలువబడతాయి. ఇక అడుగునవుండే ఏడు లోకాలు - అధోలోకాలు - ఒక దాని క్రింద ఒకటిగా అట్టడుగున వుండే నరకాలు, చివరగా పాతాళం లేదా నాగలోకం అని వుంటాయి. ఈ ఏడింటిని కలిపి నరకమని పిలువ బడడం కూడ ప్రచారంలో వుంది.

అరుణాచలేశ్వర దేవాలయంలో తమ మొదటి రోజుల్లో భగవాన్ రమణులు వేయికాళ్ళ మండపంలోని పాతాళ లింగం వున్న స్థలాన్ని శరణు స్థానంగా ఎన్నుకొనడం ఆసక్తికరమైన విషయం. మన ఆధ్యాత్మిక జీవనక్రమంలో కూడ మన ప్రస్తుత ప్రారబ్ధ కర్మ (సంచిత కర్మల సముదాయం) రూపంలో పలు నరకాల అనుభూతులను ఎదుర్కొంటాం. మన యీ పయనంలో అద్భుతమైన విషయమేమిటంటే, ప్రతి ఒక్కరు అద్వితీయ వ్యక్తి అయినప్పటికి, అందులో కొన్ని సాధారణ ప్రత్యక్ష చిహ్నాలు తెలుస్తాయి. ఉదాహరణకు చెన్నై నుండి తిరువణ్ణామలై వెళ్తున్న సమయంలో మనం కొన్ని పట్టణాల ద్వారా పయనిస్తాం. అదే విధంగా భగవాన్ మనకు కొన్ని మార్గ సూచికలను ఏర్పాటు చేశారు. మనం దారి తప్పితే అది మనం సూచికలను పాటించక పోవడం వల్లనే గాని భగవాన్ యొక్క తప్పిదం కానేరదు.

మరి అలాంటి సూచికలను గుర్తించడం ఎలాగ? భగవాన్ భౌతిక రూపంలో ప్రత్యక్షంగా మన మధ్యలో లేకపోతే ఎలా నడుచుకోవాలి? మొదట, భగవాన్ బోధనలు రచనల రూపంలో మనకు లభ్యమౌతున్నాయి. వారి పలుకులను ఆ సమయంలో వున్నవారు రికార్డు చేసినవి కూడ లభిస్తున్నాయి. ఇక ఆ బోధనలను సక్రమంగా ఆచరణలో పెట్టడం మూడవది. సూచించ బడిన మార్గంలో నడుచుకోవలసినది మనమే. వృథా మాటల వల్ల ప్రయోజనం వుండదు. బోధనలను సరియైన రీతిలో ఆచరణలో పెట్టినప్పుడే వాటివల్ల ఉపయోగం వుంటుంది. “నేను ఎవరు?” అన్న రచనలో భగవాన్ మాటలను ఈ సందర్భంలో గమనించాలి. భగవాన్ ఎప్పుడూ ఆచరణసాధ్యమైన సూచనలనే చేసేవారు. ఆయన పలుకుల్లో మన జీవితాలకు ఉపయోగపడే ఈ సూచనల ప్రకారం నడుచుకోవాలి. అలా చేయకపోతే మన సమయమూ, భగవాన్ సమయాన్ని కూడ వృథా చేసినట్లే. ఏదో విలాసానికి విద్యను నేర్చుకోవాలనే వారిని భగవాన్ పట్టించుకోరు. మహర్షి బోధనలో ఒక ప్రత్యేకమైన లక్షణం అంటూ వుంటే అది సాధనలో పట్టు విడువక స్థిరంగా ఆచరణలో పెట్టాలని నొక్కి చెప్పడమే.

భగవాన్ బోధనలను ఆకళింపు చేసుకున్న తరువాత మన పురోగతిలో తరువాతి దశ నిత్యజీవితంలో మన పరిసరాలలోని ప్రతి వస్తువు నుండి నేర్చుకునే అవకాశాలను పరీక్షించుకొనడం. అది మనిషి కావచ్చు, జంతువు, ఇతర జీవులు, ఒక పరిస్థితి, లేదా జరిగిన సంఘటనకు మన భావోద్రేక, మానసిక ప్రతిస్పందన

కావచ్చు. ఈ విషయంలో ఇలా అంతులేని అవకాశాలు వుంటాయి. అసలు కిటుకు ఏమిటంటే ఎఱుకతో గ్రహించడం. ఎందుకంటే ఈ అనుభవంలో లభించే సూచనలు మనం సరియైన మార్గంలో ముందుకు సాగడానికి ఉపయోగపడతాయి.

దత్తాత్రేయ ప్రభువుకు తెలిపిన గురువులలో కొన్నింటిని గురించి తెలుసుకొనడం ఉపయోగకరంగా వుండవచ్చు. చిమ్మట పురుగులాంటి కీటకం మంటకు ఆకర్షింపబడి, పిచ్చిగా దాని చుట్టూ తిరుగుతూ కాలిపోతానని తెలిసి కూడ మరింత దగ్గరగా చేరుతుంది. అలాగే మన జీవితంలో కూడ ఏ మాత్రమూ మన అధీనంలో లేదని తెలిసీ కొన్ని సందర్భాలలో కావాలని అందులో ఇరుక్కున్న పిచ్చి సంఘటనలను అనుభవించినవారు వుండకపోరు. మెరుస్తున్న వాటిని చూసి భ్రమతో ఆకర్షితులం కాకుండ వుండడం నేర్చుకోవాలి. వినాశన ధోరణి వైపు మూర్ఖంగా అడుగులేయాలన్న ఉద్రేకం కలిగినప్పుడు దాన్ని గురించి ప్రశ్నించుకొనడం అవసరం. మన అయిదు జ్ఞానేంద్రియాలు మనల్ని మోసం చేయగలవు. సత్యాన్ని తెలియజెప్పాలన్న బాధ్యత అంటూ వాటికి వుండాల్సిన అవసరం లేదు. అవి వార్తాహరులు మాత్రమేగాని మంచి చెడులను తెలిపే బోధకులు కావు. ఏది నిజం, ఏది కాదు అన్న విచక్షణను ప్రదర్శించవలసినది మనమే.

జింక స్వభావసిద్ధంగా అపాయం గురించి ఎప్పుడూ చురుకుగా వుంటుంది. నిరంతరం భయానికి లోనై వుంటుంది. చురుకుదనం, వేగం దాని ఆయుధాలు. కాని భయం దాన్ని మోసగిస్తుంది.



చప్పుళ్ళు చేసే వేటగాళ్ళ వల్ల అది సులభంగా భయం చెంది, గుడ్డిగా పరుగెత్తి బోనులో చిక్కుకుంటుంది. ఈ ఉదాహరణ ద్వారా నేర్చుకొనాల్సిన పాఠం ఏమిటి? మనం గాభరా, తత్తర పాటుకు లోనుగాకూడదు. మన శ్రేయస్సు, క్షేమాలకు హాని కలిగించే పనులు భయం, ఒత్తిడి కారణంగా చేయరాదు. కాని ఎన్నో సందర్భాలలో ప్రోద్బలం కారణంగా కొన్ని పనులు చేసి తద్వారా అమిత మూల్యం చెల్లించి కష్టాలలో ఇరుక్కుపోతాం.

ఇక చివరగా ఒక ఉదంతంలో విల్లుల్లోకి బాణాలను తయారు చేసేవాడు ఆ పని ధ్యాసలో అటుగా ఊరేగింపుతో వెళ్తున్న రాజును గమనించలేదు. మనం ప్రేమించే దానిపై ఏకైక ధ్యాసలో మునిగినప్పటిలాగ ఆ తీవ్రమైన ఏకాగ్రత ఆత్మసాధనకు దారి చూపుతుందని దత్తాత్రేయులు చెబుతారు. ఆకర్షణీయమైన ఒక కార్యంలో లీనమైనప్పుడు కాలం గడిచిపోతున్న విషయం మరవడం సాధారణంగా జరుగుతూ వుంటుంది. ఎన్నో సందర్భాలలో మనకు అక్కరలేని, ఆసక్తిలేని విషయాలలో వివేక హీనంగా కాలాన్ని వృథా చేస్తుంటాము. మన విచక్షణాజ్ఞానం సరిగా పనిచేస్తున్నప్పటికీ, మనం అసలు విషయంపై దృష్టి నిలిపి, పనిలేని స్వల్ప విషయాలతో కాలాన్ని వృథా చేయరాదు. పశువుల దొడ్డి నుండి బయటపడడానికి భయపడే గొఱ్ఱెల లాగ వుండమని సంప్రదాయిక స్వప్నంలాంటి ఉనికి ప్రోత్సహిస్తుంది. తెలివితేటల్ని ఉపయోగించి అవసరమైనప్పుడు మామూలు బాటకు భిన్నంగా నడవాలి. దానికి కావల్సినవి ధృఢ నిర్ణయము, ధైర్యము.

## The Nature of Mind

Dr.K. Subrahmanian (Talk 6)

When we observe ourselves, we find that our mind is engaged from morning till evening in all kinds of external activities. Bhagavan says, the nature of the mind is to go outward. When we are asleep we are very happy, because the mind is absent there. The moment we get up, we experience the mind and we also see the world. The mind and the world appear at the same time when we wake up from deep sleep; they disappear together upon entering it.The mind is going outward all the time. Do we ever want to sit down and try to find out what it is that wants to go out? Do we say, "Something disappeared during sleep. Should I not know more about this?"

The mind by itself cannot find out about this. If you want to find out what the mind really is, you will have to switch it off. It is like this: if you want to see the blades of the fan that is moving fast, you will have to switch the fan itself off. Similarly if you want to see what the mind is, you can't understand it through its various activities.

Sri Bhagavan says in *UpadesaSaram*:

*Drishyavaaritam chittamatmanah*

*Chitvadarshanamtatvadarshanam*

*Drishyavaaritam chittam:* you must try to turn your attention to the mind. Instead of going along with the mind, turn it inward, away from external things. All the time the



mind says, 'Do this', and then we do accordingly; the body follows the mind. Physically when you are not able to do something, like when you are ill, the mind still wants to do a variety of things! You end up becoming more ill because of this. Children recover faster from illness since they do not imagine a variety of things. Adults wonder what is going on, when can I recover and so on, and prolong the illness. More than the bodily illness, the psychological disturbance causes more damage. Occasionally, we are happy, but much of the time we are restless. We don't bother to stop and think, "Why am I happy sometimes, why am I unhappy at other times? Why I am restless most of the time? Who am I? Should I just continue like this?" There are so many thoughts, some good, some bad, some inessential. Who is it that experiences these thoughts? Who is this person who is also calm and peaceful in deep sleep? Bhagavan says, the basic question is 'Who am I?' He says, find out who you are first, and all other things will fall into place.

We are busy trying to catch hold of other things; we don't have time to catch hold of ourselves. And so Bhagavan says, *Drishyavaaritam*- you turn your attention inside. He goes on to say, *chittamatmanah;* that is, try to see the mind as it is, devoid of all other seeking, devoid of all desires. We are used to making resolutions like, "From tomorrow onwards, I won't be angry; I won't be possessive", and so on. In other words, we postpone the problem to another day. We don't really look at the problem. The important

thing is to catch the feeling of anger as it emerges. When you realize that you are angry, the anger ceases to be! That is why wise ones say, "Don't run with the feeling of anger, count upto ten, then anger will go." There is tremendous wisdom in this. Bhagavan also says here, you go back. This will do you a lot of good. Instead of allowing the mind to go outside, every day, for about ten, fifteen, or twenty minutes- depending upon the availability of time- you sit quietly and ask yourself, what this mind is. This is what Bhagavan means by *Drishyavaaritam chittamatmanah* .

He then says, *Chitvadarshanam*- the moment you see the mind as it is, then *tatva darshanam*- you will see reality. You may ask, what is this, what is the mind? The answer comes in the next verse of *Upadesa Saram.*

*Maanasamtu kimmaarganekrite*

*Naivamaanasam maarga-arjavaat*

